



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, సెప్టెంబరు 1, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


# కాళేశ్వరంపై సీబీఐ: సీఎం రేవంత్

**ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై సమగ్ర విచారణకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం**

**అసెంబ్లీలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ అనంతరం సీఎం రేవంత్ ప్రకటన**

**కమీషన్లు దండుకునేందుకు తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు మార్చారని ఆరోపణ**

**బీఆర్ఎస్ హయాంలోనే కూలిందని వెల్లడి.. కేసీఆర్, హరీశ్, ఈటల సహా అధికారులే బాధ్యులని స్పష్టీకరణ**

**కేసీఆర్ దోపిడీ దొంగగా మారి రూ. లక్ష కోట్ల తెలంగాణ సొత్తు దోచుకున్నారని ధ్వజం**

**కేసీఆర్, ఆయన కుటుంబానికి ఫాంహౌస్‌లు,మీడియా సంస్థలు ఎక్కడి నుంచి వచ్చాయని నిలదీత**

**అర్ధరాత్రి 1:40 గంటల వరకు నివేదికపై కొనసాగిన చర్చ**

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో జరిగిన అవకతవకలు, ప్రజాధనం దుర్వినియోగం, అవినీతి ఆరోపణలపై విచారణను సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి అప్పగిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో అంతర్‌రాష్ట్ర అంశాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన వివిధ శాఖలు, ఏజెన్సీలు పాలుపంచుకున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రాజెక్టు డిజైన్, నిర్మాణం, ఫైనాన్సింగ్‌లో వ్యాప్కోస్ వంటి కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, పీఎఫ్‌సీ, ఆర్‌ఈసీ వంటి ఆర్థిక సంస్థలు పాలుపంచుకున్నందున సీబీఐకి విచారణ అప్పగించడం సముచితమని తమ ప్రభుత్వం భావిస్తుందన్నారు. శాసనసభలో ఆదివారం జరిగిన 'కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, జస్టిస్ పీసీ ఘోస్ విచారణ కమిషన్ నివేదిక'పై జరిగిన సుమారు తొమ్మిదిన్నర గంటలపాటు జరిగిన సుదీర్ఘ చర్చకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం ఇచ్చారు. ఆదివారం అర్ధరాత్రి 1:40 గంటల వరకు సాగిన శాసనసభ చర్చలో సీఎం రేవంత్ ఈ మేరకు కీలక ప్రకటన చేశారు.



**లోతైన దర్యాప్తు అవసరం..**

'తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ నేతృత్వంలో విచారణ కమిషన్ (సీఓఐ)ను నియమించింది. విచారణ కమిషన్ తన నివేదికను ఈ ఏడాది జూలై 31న ప్రభుత్వానికి సమర్పించింది. గత నెల 4న జరిగిన మంత్రిమండలి సమావేశం ఈ నివేదికను ఆమోదించింది. తదుపరి చర్చ జరిపేందుకు అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని కేబినెట్ చేసిన తీర్మానం ప్రకారం ఈ నివేదికపై శాసనసభలో చర్చ జరిగింది. పీసీ ఘోష్ విచారణ కమిషన్ నివేదికలో క్రిమినల్ చర్యలకు అర్హమైన అనేక లోపాలు, అవకతవకలను గుర్తించింది. నిర్లక్ష్యం, దురుద్దేశం, ఉద్దేశపూర్వకంగా వాస్తవాలను తొక్కిపెట్టడం, ఆర్థిక అవకతవకల వంటి అంశాలను ప్రస్తావించింది. మూడు బ్యారేజీల నిర్మాణంలో తప్పు జరిగిందని.. అసలు ప్రణాళిక లేదని కమిషన్ తేల్చిచెప్పింది. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నివేదిక ప్రకారం మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్ లోపాలు కారణమని తేలింది. నాణ్యత, నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల నిర్మాణంలో లోపాలు ఏర్పడ్డాయని ఎన్‌డీఎస్‌ఏ గుర్తించింది. ఈ అంశాలన్నింటిపై లోతుగా, మరింత సమగ్రంగా దర్యాప్తు చేయాల్సిన అవసరాన్ని ఎన్‌డీఎస్‌ఏ విచారణ కమిషన్ నివేదికలు స్పష్టం చేశాయి' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

**కాంట్రాక్టర్ల కోసమే మేడిగడ్డకు మార్పు**

'కేసీఆర్ ఆదేశాల మేరకే మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మాణానికి వ్యాప్కోస్ నివేదిక ఇచ్చింది. లిఫ్టులు, పంపుల సంఖ్య పెరగడంతోనే ప్రాజెక్టు అంచనా వ్యయం పెరిగంది. కాంట్రాక్టర్ల కమీషన్లకు తలొగ్గి నిర్మాణ లోపాలపై కేసీఆర్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మేడిగడ్డ కుప్పకూలింది. దుర్మార్గంగా ఆలోచించి దోపిడీ దొంగగా మారి తెలంగాణ సొత్తు లక్షల కోట్ల రూపాయలు కేసీఆర్



## బీసీల రిజర్వేషన్లకు

# ఆమోదం

### మున్సిపల్, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులకు ఆమోదం

**బిల్లులను ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**నాలుగు బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించిన శాసనసభ**

**మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం**

**పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం**

**అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం**

**ఇస్నాపూర్ మున్సిపాలిటీ విస్తరణ బిల్లుకు శాసనసభ ఆమోదం**

**ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటు బిల్లుకు శాసనసభ ఆమోదం**

హైదరాబాద్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. తెలంగాణ స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కీలక సవరణ బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ ఆదివారం ఆమోదం తెలిపింది. తీవ్ర వాదోపవాదాల నడుమ తెలంగాణ మున్సిపాలిటీల (మూడవ సవరణ) బిల్లు-2025, తెలంగాణ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు-2025లను సభ వాయిస్ ఓటు ద్వారా ఆమోదించింది. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం నడిచింది. ముందుగా మంత్రి సీతక్క పంచాయతీ రాజ్ లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. మున్సిపల్,

# నీటి లభ్యత కోసమే మేడిగడ్డకు..: హరీశ్



**సీడబ్ల్యూసీ, నిపుణుల కమిటీ, రిటైర్డ్ ఇంజనీర్ల కమిటీలన్నీ అదే చెప్పాయి**

**మహారాష్ట్ర ప్రభుత్వం కూడా తుమ్మిడిహెట్టికి ఒప్పుకోలేదు**

**పోలవరం 10 సార్లు కూలితే ఎన్‌డీఎస్‌ఏ ఎందుకు రాలేదు**

**మేడిగడ్డలో కూలిన చోట మరమ్మతులు చేస్తే సరిపోతుంది**

**శాసనసభలో మాజీ మంత్రి హరీశ్‌రావు**

హైదరాబాద్: తుమ్మిడిహెట్టి వద్ద ప్రతిపాదించిన ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును కొనసాగించేందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎంతో కృషి చేశామని.. మహారాష్ట్ర ప్రభుత్వంతోపాటు సీడబ్ల్యూసీ, నిపుణుల కమిటీ, ఇతర సంస్థలన్నీ ఆ ప్రాజెక్టుకు ఒప్పుకోకపోవడం వల్లే దానిని మేడిగడ్డకు మార్చామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో ఆదివారం జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు గల కారణాలను వివరించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పలుమార్లు హరీశ్‌రావుకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు అడ్డు



# డిక్లరేషన్ కాదు.. డెడికేషన్ కావాలి: కేటీఆర్

## స్థానిక ఎన్నికల్లో లబ్ధి కోసమే రిజర్వేషన్ బిల్లు

**ఆర్డినెన్స్‌నే ఆమోదించని గవర్నర్.. బిల్లును ఓకే చేస్తారా?**

**ప్రధాని, రాహుల్‌గాంధీ అరగంట చర్చిస్తే రిజర్వేషన్లు వస్తాయి**

**శాసనసభలో మున్సిపల్ చట్టసవరణ బిల్లుపై చర్చలో కేటీఆర్**



# లక్ష కోట్లు ఖర్చు చేసి.. లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదు: ఉత్తమ్

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ముందుకు కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రవేశపెట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. "కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.87,449 కోట్లు ఖర్చు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయలాంటి మేడిగడ్డ దెబ్బతింది. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం నిరుపయోగంగా మారాయి. రూ.21 వేల కోట్లతో కట్టినవన్నీ 20 నెలలుగా నిరుపయోగంగా ఉన్నాయి. ప్రాణహిత-చేవెళ్లకు పేరు మార్చి కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. ప్రాణహిత-చేవెళ్లకు జాతీయ హోదా ఇవ్వాలని గతంలో మూడు లేఖలు రాశారు. అప్పటి కేంద్రమంత్రి ఉమాభారతి రాష్ట్రానికి లేఖ రాశారు. ప్రాణహిత-చేవెళ్లకు తొలుత రూ.11,600 కోట్లు కావాలని కమిటీ చెప్పింది" అని అన్నారు. అయితే ప్రాణహిత-చేవెళ్ల డిజైన్లను అప్పటి సిఎం కెసిఆర్ మార్చారని కమిటీ చెప్పిందని ఉత్తమ్ పేర్కొన్నారు. "మేడిగడ్డలో బ్యారేజ్ నిర్మించవద్దని నిపుణుల కమిటీ స్పష్టంగా చెప్పింది. మేడిగడ్డ వద్ద బ్యారేజ్ వద్దని వ్యాప్కోస్ నిపుణులు కూడా చెప్పారు. వ్యాప్కోస్ డిపిఆర్ ఇవ్వకముందే మేడిగడ్డ వద్ద బ్యారేజ్ కట్టాలని



# బంధం బలోపేతమే లక్ష్యం

**పరస్పర విశ్వాసం, గౌరవంతో సరిహద్దు**

**సమస్యలను పరిష్కరించుకోవాలని నిర్ణయం**

**ద్వైపాక్షిక ఒప్పందాలను మరింత ముందుకు తీసుకెళ్దాం**

**మన సహకారం ఇరుదేశాల 280 కోట్ల ప్రజల సంక్షేమంపై ఆధారపడింది**

**తియాంజిన్‌లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో భేటీలో ప్రధాని వ్యాఖ్య**

**భారత్, చైనా వాణిజ్యం సహా కీలక ద్వైపాక్షికాంశాలపై ఇరునేతల సుదీర్ఘ మంతనాలు**

**నేడు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ విడిగా సమావేశంకానున్న మోదీ**

# ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ -2025 అవార్డు అందుకున్న కొర్ర కిషన్ నాయక్

## శ్రీ విఘ్నేశ్వర ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో ఎక్సలిసివే వరల్డ్ బుక్ అవార్డులు

దేవరకొండ ఆగష్టు 31 వార్త మిర్రర్ : సమాజంలో సమాచార హక్కు చట్టం పై ప్రజలు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం మరింత పెరిగిందని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. హైదరాబాదులో శనివారం నాడు సుందరయ్య విజ్ఞాన కళాభవన్లో శ్రీ విఘ్నేశ్వర ఆర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ -2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్ అడిషనల్ డీసీపీ తేజావత్ రామదాసు సినీ హీరోలు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా గుండ్లపల్లి (డిండి) మండలం కొత్త తండా కు చెందిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ చేసిన సేవలను గుర్తించి బ్రహ్మాండ సినిమా హీరో చేతుల మీదుగా ఎక్సలిసివే వరల్డ్ బుక్ ఆఫ్ అటెంప్ట్ -2025 అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఆర్.టి.ఐ సమాచార హక్కు చట్టం పై ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రజల కోసమే రూపొందించబడిన ఆర్టిఐ పై ప్రజలలో మరింత మేలుకొలుపును పెంపొందించే దిశగా ముందుకు వెళుతున్న క్రమంలో ఇలాంటి అవార్డు ను అందించడం శుభ తరుణమని వారన్నారు. ఈ అవార్డు అందుకోవడంతోపాటు మరింత బాధ్యత పెరిగిందని ప్రజలు ప్రభుత్వం రూపొందించిన చట్టాలను వినియోగించుకోవాలని ప్రతి ఒక్కరికి చట్టంలో ప్రశ్నించే



అధికారం ఉందని ప్రజలు ప్రభుత్వ అధికారులు పనితీరులోనీ ప్రజల స్వంతమైన చట్టపరమైన అంశాలను ప్రజలు ఉపయోగించుకోవాలని వారు కోరారు. రానున్న రోజులలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజలలో అవగాహన కొరకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయబోతున్నామని ప్రజలు సమాజం పట్ల బాధ్యత కలిగిన యువకులు ముందుకు రావాలని వారు తెలిపారు..

# బీసీల రిజర్వేషన్లకు ఆమోదం

42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. మున్సిపల్, పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం ఉంది. మంత్రి సీతక్క ముందుగా మున్సిపల్, తర్వాత పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులను సభలో ప్రవేశపెట్టగా సభ ఆమోదం తెలిపింది. అనంతరం వాటి గురించి చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రసంగిస్తూ ఆర్థిక అసమానతలు తొలగాలంటే ఉపాధి కూడా ఉండాలని పేర్కొన్నారు. చిత్తశుద్ధి ఉండటం వల్లే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై బిల్లు తెచ్చామన్నారు. 2018లో పంచాయతీరాజ్ చట్టంలో 50 శాతం రిజర్వేషన్లపై సీలింగ్ పెట్టామని అన్నారు. ఏ రాష్ట్రంలో రిజర్వేషన్లపై సీలింగ్ విధిస్తూ చట్టాలు లేవని పేర్కొన్నారు. తెలంగాణలో ఉన్న సీలింగ్ను సవరించేందుకు మళ్లీ బిల్లు ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన 50 శాతం సీలింగ్ను తొలగించే సవరణ కోసమే బిల్లు తీసుకువచ్చామన్నారు. ముందుగా తెలంగాణ పురపాలక చట్టం 2019 నిబంధన సవరణ బిల్లుపై చర్చ జరిగింది. చర్చ జరుగుతున్నందున ఆర్డినెన్స్ కుదరదని మంత్రి శ్రీధర్బాబు తెలిపారు. సెషన్లో ఉన్నప్పుడు బిల్లు రూపంలో తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ, కుల సీపెక్స్ సర్వే చేపట్టిందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్ల సిఫారసుకు చర్యలు చేపట్టామన్నారు.

### నాలుగు బిల్లులకు శాసనసభలో ఆమోదం:

మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. అలాగే పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లు, అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్స్ బిల్లు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ విస్తరణ బిల్లు, ఇంద్రేశం, జిన్నారం మున్సిపాలిటీల ఏర్పాటు బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది.

### బీసీ వర్గాలకు ఇది చారిత్రాత్మక విజయం: మంత్రి సీతక్క

తెలంగాణ అసెంబ్లీలో బీసీ బిల్లుకు ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క ఎక్స్ వేదికగా ఆసక్తిరమైన ట్వీట్ చేశారు. అందులో మా నాయకుడు రాహుల్ గాంధీ సూచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి క్రియాశీల నాయకత్వంలో తాము తెలంగాణ శాసన సభలో తెలంగాణ పంచాయతీ రాజ్ సవరణ బిల్లు-2025 ను గర్వంగా ప్రవేశపెట్టామన్నారు. ఈ బిల్లు గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల (బిసిలు) కు 42 శాతం రిజర్వేషన్లను నిర్ధారిస్తుంది. గతంలో బిసిలు కేవలం 23శాతం రిజర్వేషన్లకు పరిమితం చేయబడ్డారని, ఇది వారి జనాభా నిష్పత్తిని ప్రతిబింబించలేదన్నారు. మన ప్రజా ప్రభుత్వం బిసిల వెనుకబాటుతనాన్ని అంచనా వేయడానికి ఇంటింటికీ సమగ్ర కుటుంబ సర్వే, శాస్త్రీయ కుల గణనను నిర్వహించింది. అంకితమైన కమిషన్ సిఫార్సుల ఆధారంగా, బిసిలకు 42శాతం రిజర్వేషన్లు అందించడానికి మేము తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం, 2018 లోని సెక్షన్ 285 ఎని సవరించామన్నారు. ఈ బిల్లు కేవలం రిజర్వేషన్ల గురించి మాత్రమే కాదని, ఇది బీసీలకు సాధికారత కల్పించడం, వారి గొంతుకను వినిపించడం, స్థానిక పాలనలో వారి సరైన ప్రాతినిధ్యాన్ని నిర్ధారించడం వైపు ఒక విప్లవాత్మక అడుగు అన్నారు. ఈ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలపడం బీసీ వర్గాలకు ఇది చారిత్రాత్మక విజయమని మంత్రి సీతక్క తన ట్వీట్ లో రాసుకొచ్చారు.

### పూర్తిస్థాయిలో గ్రూప్-1, 2, 3 నియామకాలు: దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

గ్రూప్-1, 2, 3 నియామకాలు పూర్తిస్థాయిలో భర్తీ చేస్తున్నామని అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బిల్లులో ఉన్న విషయాలు మాత్రమే మాట్లాడాలని, ఎక్కడా నిధుల పరంగా ఇబ్బంది లేకుండా చూస్తామని, కావాల్సినంత మేర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఆనాడు కలెక్టరేట్లు కట్టేసి వదిలేశారని, కాంట్రాక్టర్లకు డబ్బులు కూడా ఇవ్వలేదని అన్నారు. సిబ్బంది అవసరం ఉన్నచోట తప్పకుండా ఏర్పాటు చేస్తామని, ఎక్కడ అవసరం ఉన్నా పార్టీలకతీతంగా అందిస్తున్నామని మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు.

### నో ఎల్‌ఆర్‌ఎస్ నో కాంగ్రెస్ రాకుండా చూసుకోండి: హరీష్‌రావు

నో ఎల్‌ఆర్‌ఎస్ నో కాంగ్రెస్ అనే పరిస్థితి వస్తుందని సభలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టణ ప్రగతి కింద నెలనెలా మున్సిపాలిటీలకు డబ్బులిచ్చేవాళ్లమని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పట్టణ ప్రగతి నిధులు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని హరీశ్‌రావు ఆరోపించారు. ఆనాడేమో కాంగ్రెస్ వస్తే ఉచితంగా ఎల్‌ఆర్‌ఎస్ అన్నారని, ఇప్పుడేమో డబ్బులు కట్టాల్సిందేనని ప్రజల వద్ద వసూలు చేస్తున్నారని విమర్శించారు. నో ఎల్‌ఆర్‌ఎస్ నో కాంగ్రెస్ అనే పరిస్థితి వస్తుందని, తమ ప్రభుత్వం వచ్చినప్పుడు ఎల్‌ఆర్‌ఎస్ జీవో తెచ్చామని హరీశ్‌రావు స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు ఖర్చు పెడతామని చెప్పామని, ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా ఎంత డబ్బు వచ్చిందో, మున్సిపాలిటీ అభివృద్ధికి ఎంత ఇచ్చారో చెప్పాలని కోరారు. వచ్చిన డబ్బు ఎంత..పట్టణాభివృద్ధి సంస్థలకు ఎప్పటిలోగా ఇస్తారో చెప్పాలన్నారు. రాష్ట్రం ప్రభుత్వం నుంచి పైసా కూడా మున్సిపాలిటీలకు ఇవ్వట్లేదని, కనీసం ప్రజలు కట్టిన డబ్బును ఆయా మున్సిపాలిటీలకు ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలన్నారు. కొత్త మున్సిపాలిటీలు ఏర్పాటు చేయడం కాదని, ఉన్న వాటికి ఏం చేస్తున్నారో కూడా ఆలోచించాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

### 42 శాతం రిజర్వేషన్లు విప్లవాత్మకమైన ముందడుగు: కూనంనేని

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనేది విప్లవాత్మకమైన ముందడుగు అని సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. 9వ షెడ్యూల్‌లో చేర్చకపోతే బిల్లు అవ్వదని అంటున్నారని, సంపూర్ణ మద్దతిస్తున్నామంటూనే 9వ షెడ్యూల్‌లో చేర్చేందుకు కలిసి పోరాటం చేస్తామని ఎందుకు చెప్పట్లేదని కూనంనేని పేర్కొన్నారు. జయలలిత పోరాటం చేయడం వల్లే రిజర్వేషన్లకు అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు అంగీకరించారని గుర్తు చేశారు.

### ఆరోగ్య శాఖలో ఖాళీలు భర్తీ చేసేందుకు చర్యలు: మంత్రి దామోదర రాజనరసింహ

ఆరోగ్య శాఖలో ఖాళీలు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ స్పష్టం చేశారు. ఆదివారం శాసనసభలో తెలంగాణ అల్లోపతిక్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్స్ బిల్లును ఆయన ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో ఆరోగ్య శ్రీ కింద ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగులకు వైద్యం అందించడంలేదని ఆరోపించారు. ఫీల్డ్ విజిట్%ా%ఫీవర్ విజిట్ చేసుఉన్నత్న ఆశా వర్కర్లకు జీతాలు పెంచడంలేదని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కోరుట్లలో వంద పడకల ఆసుపత్రి ఉన్నా సిబ్బంది లేక ఖాళీగా ఉందని, జనగాంలో సిటి స్కాన్ మిషన్ వచ్చి 3 నెలలైనా ఇన్‌స్టాల్ చేయలేదని చెప్పారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ మాట్లాడుతూ రోగులు ఆరోగ్య పరిస్థితి విషమించిన సమయంలో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి చనిపోతే సకాలంలో వైద్యం అందించక చనిపోయారంటూ వైద్యులపై వారి బంధువుల దాడులు చేయకుండా ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే కాగజ్ నగర్ సిహెచ్‌సిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 6 నుంచి 8 నెలలుగా జీతాలు ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుని జీతాలు ఇచ్చేలా చూడాలని కోరారు. దీనిపై మంత్రి దామోదర రాజనరసింహ సమాధానమిస్తూ మానవ వనరులను పెంచేందుకు చర్యలు తీసుకుంటామని, 6 నుంచి 7 విడతలుగా పెండింగ్ బిల్లులను చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని సమాధానమిచ్చారు. ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## నీటి లభ్యత కోసమే మేడిగడ్డకు..: హరీశ్

ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా పలుమార్లు హరీశ్‌రావుకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రులు అడ్డు తగిలారు. ఒక సమయంలో హరీశ్‌రావుకు స్పీకర్ మైక్ కట్ చేసి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మాట్లాడే అవకాశం ఇవ్వడంతో బీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు వెళ్లి ఆందోళన చేశారు. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు జోక్యంతో హరీశ్‌రావుకు స్పీకర్ కొంత సమయం ఇచ్చారు.

### తుమ్మిడిహెట్టి వద్ద ఉపయోగం లేదంటేనే..

నీటి లభ్యత లేకపోవడం, మహారాష్ట్ర ఒప్పుకోకపోవడం, చాప్రాల్ అభయారణ్యం ఉండటం వంటి కారణాలతోనే తమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు ముందుకు సాగలేదని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ స్వయంగా మహారాష్ట్ర సీఎంను కలిసినా ఫలితం లేకపోయిందని చెప్పారు. అప్పటి కేంద్ర మంత్రి ఉమాభారతి రాసిన లేఖలోని మూడో పేజీలో తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని స్పష్టంగా చెప్పారని గుర్తుచేశారు. 2009 నుంచి 2014 వరకు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తుమ్మిడిహెట్టి వద్ద తట్టెడు మట్టి కూడా ఎందుకు తీయలేదని ప్రశ్నించారు. 'తమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ప్రాజెక్టును మార్చినప్పుడు నీళ్ల ప్రవాహం ఎలా పెరిగింది అని మంత్రి జూపల్లి అంటున్నారు. తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు 116 కిలోమీటర్ల దూరం ఉండగా, మధ్యలో మహారాష్ట్రలోని 16 వాగులు, తెలంగాణలోని 8 వాగుల నీళ్లు కలుస్తాయి. మేడిగడ్డ దగ్గర అదనంగా 120 టీఎంసీల నీటి లభ్యత ఉంటుంది. మా సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు కట్టి మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నీళ్లు తెచ్చారని రిటైర్డ్ ఇంజినీర్లు కమిషన్‌కు స్పష్టంగా చెప్పారు. కానీ కమిషన్ వారి రిపోర్ట్‌ను పట్టించుకోలేదు'అని హరీశ్‌రావు వివరించారు.

## డిక్లరేషన్ కాదు.. డెడికేషన్ కావాలి: కేటీఆర్

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం మున్సిపల్ చట్ట సవరణ బిల్లును ప్రతిపాదించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. నిజంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనుకుంటే కావాల్సింది డిక్లరేషన్లు కాదని, డెడికేషన్ అని అన్నారు. శాసనసభలో ఆదివారం పంచాయతీరాజ్, పురపాలక చట్ట సవరణ బిల్లులపై జరిగిన చర్చ సందర్భంగా ఆయన ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 'కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ, ప్రధానమంత్రి అరగంటపాటు మాట్లాడుకుంటే అనుకున్న తరహాలో బీసీ రిజర్వేషన్లు అమలు చేయొచ్చు. పార్లమెంటులో రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు నిజంగా న్యాయం చేయొచ్చు. అసెంబ్లీలో ఎన్ని గంటలు చర్చించినా ఉపయోగం ఉండదు. నిజంగా బీసీలకు న్యాయం చేయాలంటే ఈ చట్టాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలి. ఈ విషయం ముఖ్యమంత్రికి, మంత్రులకు తెలుసు. తెలిసి కూడా చేయలేదు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో దీనిపై ఐదు నాలుకలు, ఐదు స్వరాలు వినిపిస్తున్నాయి. రాజ్యాంగబద్ధంగా సాధిస్తామని ఒకసారి, ఆర్డినెన్స్ ద్వారా అని ఇంకోసారి, పార్టీ పరంగా అని మరోసారి, రాహుల్‌గాంధీ ప్రధాని అయిన తర్వాత అని ఓసారి, ఇప్పుడేమో బిల్లు తెచ్చి చేస్తామని అంటున్నారు. ఇదంతా బీసీలు గమనించటం లేదనుకుంటున్నారా?'అని ధ్వజమెత్తారు. రిజర్వేషన్లకు 50 శాతం సీలింగ్ గత ప్రభుత్వంలో పెట్టారంటూ మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఉమ్మడి రాష్ట్రంలోనే ఆ చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. 'స్థానిక సంస్థల్లో బీసీలకు 37 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వం పంపిన బిల్లే రాష్ట్రపతి వద్ద ఇంకా పెండింగులో ఉంది. దాన్ని వెనక్కి తెప్పించి ఇప్పుడు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను పంపాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం గతంలో పంపిన ఆర్డినెన్స్‌పైనే సంతకం చేయని గవర్నర్, ఇప్పుడు బిల్లుపై సంతకం చేస్తారని ఎలా భావిస్తున్నారు? జితినీ ఆబాదీ ఉత్నా హఖ్, జితినీ భాగేదారీ ఉత్నీ హిస్సేదారీ'అని చెప్పే రాహుల్‌గాంధీ బీసీల రిజర్వేషన్ల గురించి ఎందుకు మాట్లాడటం లేదు'అని కేటీఆర్ నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన సర్వేలో బీసీల జనాభా 6 శాతం తగ్గిందని తేలినా దానిపై సమీక్షించలేదని కేటీఆర్ విమర్శించారు. బీసీ సబ్ ప్లాన్ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. 'రాజకీయాల్లో అవకాశాలు ఇవ్వడంతోనే సామాజిక న్యాయం జరగదు. ఆర్థికంగా కూడా ఎదగాల్సి ఉంటుంది. ఎలాంటి లొసుగులు లేకుండా చట్టాలను చేస్తే ఏ న్యాయ వ్యవస్థ కూడా అడ్డుపడదు. భావ సారూప్యత లేకపోయినా ధ్యేయ సారూప్యతతో బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలనే విషయంలో మేము చిత్తశుద్ధి, నిజాయితీగా ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నాం. మా ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన వెంటనే ప్రస్తుత ముఖ్యమంత్రి సన్నిహితుడైన గోపాల్‌రెడ్డి అనే వ్యక్తి హైకోర్టుకు వెళ్లి దాన్ని అడ్డుకున్నారు'అని కేటీఆర్ విమర్శించారు.



## యువత సేవభావాన్ని అలవర్చుకోవాలి

### వినాయక మండపాల వద్ద మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 31 : యువత సేవా భావాన్ని అలవర్చుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని ఇటిక్యాల్ యువజన, కుల సంఘాలు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు చేసి మండపం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడిన జీవన్ రెడ్డి “గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సౌఖ్యం, అభివృద్ధి, శాంతి నెలకొనాలి” అని ఆకాంక్షించారు. యువజన సంఘాలు ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో ముందుండి పనిచేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. సమాజానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో యువత శ్రద్ధ చూపడం అవసరమని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని నియోజకవర్గ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు బాపురపు నరసయ్య, కొమ్ముల ఆదిరెడ్డి, బొడ్డం అంజిరెడ్డి, కడుకుంట్ల నరేష్, కొత్తపెల్లి గోపాల్, సామల్ల వేణు, వాసం దిలీప్, దువ్వక రాజారెడ్డి, గుండేటి ఆనందం, కాశవేణి రాజేష్, యువజన, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యువత సేవభావాన్ని అలవర్చుకోవాలి

### వినాయక మండపాల వద్ద మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు


వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 31 : యువత సేవా భావాన్ని అలవర్చుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాయికల్ పట్టణంతోపాటు మండలంలోని ఇటిక్యాల్ యువజన, కుల సంఘాలు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద ఆదివారం ప్రత్యేక పూజలు చేసి మండపం నిర్వాహకులు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా మాట్లాడిన జీవన్ రెడ్డి “గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సౌఖ్యం, అభివృద్ధి, శాంతి నెలకొనాలి” అని ఆకాంక్షించారు. యువజన సంఘాలు ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో ముందుండి పనిచేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. సమాజానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో యువత శ్రద్ధ చూపడం అవసరమని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటానని నియోజకవర్గ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు బాపురపు నరసయ్య, కొమ్ముల ఆదిరెడ్డి, బొడ్డం అంజిరెడ్డి, కడుకుంట్ల నరేష్, కొత్తపెల్లి గోపాల్, సామల్ల వేణు, వాసం దిలీప్, దువ్వక రాజారెడ్డి, గుండేటి ఆనందం, కాశవేణి రాజేష్, యువజన, కుల సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### కిష్టంపేటలోని వినాయకునికి

## ఘనంగా కుంకుమ పూజ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 31 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో వినాయక నవరాత్రుల సందర్బంగా యంగ్ స్టార్ యూత్ అద్వర్యం లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద మహిళలు పెద్ద ఎత్తున కుంకుమ పూజ నిర్వహించారు. ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో ఈ వినాయక చవితిని పురస్కరించుకొని గణేష్ విగ్రహం వద్ద కుంకుమ పూజ చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సంవత్సరం కూడా అందరూ కలిసి ఈ కుంకుమ పూజ నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణపతి కి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుంకుమ పూజ నిర్వహించి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం పాటు తొమ్మిది రోజుల తర్వాత నిమజ్జనం చేస్తామని తెలిపారు. అందరం కలిసి ఈ పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యంగ్ స్టార్ యూత్ సభ్యులు, పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



## కాళేశ్వరంపై సీబీఐ: సీఎం రేవంత్

మేడిగడ్డ కుప్పకూలింది. దుర్మార్గంగా ఆలోచించి దోపిడీ దొంగగా మారి తెలంగాణ సొత్తు లక్షల కోట్ల రూపాయలు కేసీఆర్ దోచుకున్నాడు. కేసీఆర్‌కు, ఆయన కుటుంబానికి వందల ఎకరాలు, ఫామ్‌హౌస్‌లు, మీడియా సంస్థలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలి? కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ. 85,449 కోట్లు అప్పు తీసుకున్నారు. ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టు ఊరుపేరు మార్చి రూ. 1.50 లక్షల కోట్ల భారాన్ని తెలంగాణపై మోపారు. తెచ్చిన రుణంలో ఇప్పటివరకు అసలు, వడ్డీ కలుపుకుని రూ. 49,835 కోట్లు బ్యాంకులకు అప్పు చెల్లించాం. అసంపూర్తిగా మిగిలి ఉన్న ఈ ప్రాజెక్టును పూర్తి చేయాలంటే ఇంకా రూ. 47 వేల కోట్లు అవసరం ఉంది. లోపభూయిష్ట నిర్ణయాలతో ఆర్థికభారం మోపిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం పూర్తిచేయాల్సిన ప్రాణహిత ప్రాజెక్టు ఉసురు తీసి ఉరి వేసింది కేసీఆర్ కాదా? కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా తెచ్చిన అప్పులను రీ%-%స్ట్రక్చర్ చేసి వడ్డీ భారాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తున్నాం. నేను ఢిల్లీకి సర్కస్ చూడటానికి వెళ్లడం లేదు. ఇప్పటివరకు ప్రధాని మోదీని కలిసి రూ. 26,400 కోట్ల రుణం రీ%-%స్ట్రక్చర్ చేసి ఏటా రూ. 4 వేల కోట్లు ఆదా చేస్తున్నాం. రుణాలు రీ%-%స్ట్రక్చర్ అయితే ప్రతి నెలా రూ. వేయి కోట్లు ఆదా అవుతాయి. నాకు ప్రధాని మోదీ బడే భాయ్. జెండా, ఎజెండా వేరైనా అనుమతులు, నిధులు తెచ్చుకునే బాధ్యతపై నాపై ఉంది. మోదీని కలిసేందుకు నాకు భేషజాలు లేవు' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# ఘనంగా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ డే 2025

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 31.... ఉస్మానియా విశ్వవిద్యాలయం, యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ (యుసిఇ) గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా జరుపుకుంది. సివిల్ ఇంజినీరింగ్ విభాగం నుంచి విశ్వ విద్యాలయ ఉప కులపతి గా బాధ్యతలు చేపట్టిన సీనియర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం ను ఈ సందర్భంగా ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు గజమాలతో ఘనంగా సత్కరించారు. గ్రాడ్యుయేషన్ డె 2025 లోఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 25 బంగారు పతకాలు, 15 నగదు అవార్డులు, 25 ర్యాంక్ సర్టిఫికెట్లు అందజేశారు. గ్రాడ్యుయేషన్ ఉత్సవానికి 510 మంది విద్యార్థులు హాజరయ్యారు. కళాశాల విశిష్ట పూర్వ విద్యార్థుల అవార్డు -2025 ను సిఇఒ అండ్ ఎండి, మోస్చిప్ టెక్నాలజీస్ లిమిటెడ్.. శ్రీనివాసరావు కాకుమాను కు అందజేశారు. ఇంజనీరింగ్ కళాశాల నుంచి వైస్-ఛాన్సలర్ గా ఎదిగిన ప్రొఫెసర్ కుమార్ మొలుగరం ఉద్యోగ ప్రయాణం ఆదర్శనీయమని వక్తలు అభిప్రాయపడ్డారు. అతను చెప్పట్టిన అనేక ఉన్నత పదవులకు వన్నె తెచ్చారని కొనియాడారు. సైటేషన్ ఆఫ్ హానర్ తొ సత్కరించింది. అనంతరం ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులను ఉద్దేశించి ప్రొఫెసర్ కుమార్ మాట్లాడుతూ... నిరంతర అధ్యయనం, పరిశోధన, విలువలతో కూడిన జీవనం, సమగ్రత, ఐక్యత, ముందు చూపు తో పనిచేయాలని సూచించారు. సమాజంలోని సమస్యల పరిష్కారం దిశగా పనిచేయాలని కోరారు. హార్డ్ వర్క్ తో పాటు స్మార్ట్ వర్క్ ద్వారానే సులభంగా గమ్యాన్ని చేరొచ్చని అన్నారు. మంచి జీవితానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రాక్టీస్ చేయాలని సూచించారు. ఓయూ ఇంజనీరింగ్ కళాశాల అనుబంధ ఆచార్యుడిగా టి. కె కృష్ణ ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా ప్రారంభించిన భీమా హాస్టల్ త్వరలో విద్యార్థులకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు. గంగ హాస్టల్ స్థానం లో మరో హాస్టల్ అందుబాటులోకి తీసుకొస్తా మని అన్నారు. ఓయూ పూర్వ విద్యార్థి యుఎస్ఎలోని కృష్ణ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ వ్యవస్థాపకుడు టి. కె కృష్ణ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులు, ర్యాంక్ హోల్డర్లు, బంగారు పతక విజేతలందరినీ అభినందించారు. తల్లిదండ్రులు, గురువులు, చదివిన కళాశాల ప్రేమను గుర్తుంచుకోవాలని సలహా ఇచ్చారు. మోస్చిప్ టెక్నాలజీస్ లిమిటెడ్ సిఇఒ అండ్ ఎండి, విశిష్ట పూర్వ విద్యార్థిశ్రీనివాస రావు కాకుమాను అవుట్గోయింగ్ విద్యార్థులు, ర్యాంక్ హోల్డర్లు మరియు బంగారు పతక విజేతలందరినీ అభినందించారు. 2025 గ్రాడ్యుయేషన్ డేకి యూనివర్శిటీ



కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఓయూ చేత ఆహ్వానించబడటం చాలా సంతోషంగా ఉందని ఆయన సమావేశంలో ప్రసంగించారు. వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్ర శేఖర్, అతని బృందం కళాశాల అభివృద్ధి కోసం కష్టపడుతున్నారని అభినందించారు. విశిష్ట పూర్వ విద్యార్థి అవార్డు అందుకోవటం మరిచిపోలేనని సంతోషం వ్యక్తం చేశారు. మోస్చిప్ నుండి సి ఎస్ ఆర్ చొరవ ద్వారా మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మొత్తం ఎనిమిది విభాగాల టాపర్స్ కు 15000/- నగదు అవార్డును ప్రకటించాడు. ఓయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి. చంద్ర శేఖర్ అతిధులను స్వాగతించారు. కళాశాల ప్రగతిని నివేదించారు. గ్రాడ్యుయేషన్ డే వివరాలను పరీక్షల విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ ఎల్. శివరామకృష్ణ వివరించారు. ఫాకల్టీ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్, సీనియర్ ప్రొఫెసర్ ఎ. కృష్ణయ్య, అవుట్గోయింగ్ విద్యార్థులను అభినందించారు. బంగారు పతక విజేతలను ప్రకటించారు.నగదు బహుమతులను వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. మంగు ప్రకటించారు.పరీక్షల విభాగం సంయుక్త సంచాలకులు డాక్టర్ పి. లోకెందర్ రెడ్డి అతిథులను పరిచయం చేశారు. పరీక్షల విభాగం సంయుక్త సంచాలకులు డాక్టర్ జి. శ్రవణ్య వందన సమర్పణ చేశారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పది: అందెల శ్రీరాములు యాదవ్

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 29 ..రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బడంగ్పేట్ గ్రామంలో గణపతి ఉత్సవాల సందర్భంగా అన్నా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాళ్లగూడెం బాలకృష్ణారెడ్డి గొప్ప దైవకార్యమైన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ పుణ్యకార్యానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు యాదవ్ , బడంగ్పేట్ మాజీ సర్పంచ్ నిర్మల నరసింహారెడ్డి మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్ అలాగే బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా మార్చారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదనిగణపతి ఉత్సవాలలో అన్నదానం దైవకార్యమని,సమాజానికి సేవ చేయడమే నిజమైన పండుగని, యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఇటువంటి కార్యక్రమాలు ప్రజలకు ఆధ్యాత్మిక ఆనందం కలిగిస్తాయని ప్రశంసించారు.రాళ్లగూడెం బాలకృష్ణారెడ్డి ని అభినందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని అందెల శ్రీరాములు యాదవ్ , నిర్మల నరసింహారెడ్డి ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ అన్నదాన కార్యక్రమం వల్ల స్థానిక ప్రజలు భక్తి భావంతో, ఆనందంతో పాల్గొని గణపతి బప్ప మోరియా నినాదాలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అన్నదానం అనే దైవకార్యం ద్వారా బడంగ్పేట్లో భక్తి, సేవా భావం మరింత వెలుగులు నింపింది. ఈ యొక్క కార్యక్రమంలో అన్న యూత్ అసోసియేషన్ శాశ్వత



అధ్యక్షులు రాళ్ల గూడెం రాజ వర్ధన్ రెడ్డి ఆశం గారి శ్రీనివాస్ రెడ్డి రేసు నరసింహారెడ్డి తీగల సురేందర్ రెడ్డి మోర మహేందర్ దేశపాక జగన్ తీగల రాకేష్ రెడ్డి రాళ్ల గూడెం శ్రీకాంత్ రెడ్డి తీగల రాఘవేంద్ర రెడ్డి రాళ్ల గూడెం శ్రీకృష్ణారెడ్డి సంగా ఉదయ్ కుమార్ మోర అశోక పాశం శివ తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు మరణించిన, గాయపడ్డ, పలువురు బిఆర్ఎస్ నాయకులకు అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

### ఎస్ కే జహంగీర్ కుటుంబ సభ్యులకు 20 వేలు

### దేవునూరి బాలయ్యకు 30 వేలు అందజేత



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్.కె జహంగీర్ ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందగా వారి కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు దేవునూరి బాలయ్య ప్రమాదవశాత్తు గాయపడి కాలు విరగగా వారిని



పరామర్శించి 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గం లో ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలు కు ఏ ఆపద వచ్చిన పైళ్ల శేఖర్ రెడ్డి నాయకత్వంలో వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్తకు ఆపదలో అండగా ఉంటామన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, జిల్లా నాయకులు డాక్టర్ రాకల శ్రీనివాస్, తాజ్ పూర్ మాజీ బొమ్మరపు సురేష్, ఓరుగంటి రమేష్ గౌడ్, ఓరుగంటి వేణు గౌడ్, గ్రామ మాజీ వార్డు సభ్యులు, మైనార్టీ నాయకులు గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# శారద మల్లేష్ దంపతులకు పుస్తకాన్ని అందజేసిన మాజీ గవర్నర్ దత్తాత్రేయ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 31.... హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మాజీ గవర్నర్, మాజీ కేంద్రమంత్రి, సికింద్రాబాద్ మాజీ ఎంపీ మాజీ భారతీయ జనతా పార్టీ అఖిలభారత ఉపాధ్యక్షులుగా ఉమ్మడి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా, ఆర్ఎస్ఎస్ సంఘ ప్రచారక్ గా, సేవా భారతి స్థాపకులు గా దివిసీమలో 1977 లో వచ్చిన తుఫాను లో (అనాధ శవాల)దీన బంధువుల శవాలను దహన కార్యక్రమాలు నిర్వహించిన, మామూలు కుటుంబంలో జన్మించిన బండారు దత్తాత్రేయ తాను రచించిన పుస్తకాన్ని బిజెపి సీనియర్ నాయకులు శారదా మల్లేష్ దంపతులకు అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుండి బిఎస్సి డిగ్రీ పూర్తిగానే (1968) వెంటనే దేశం కోసం ధర్మం కోసం, తల్లి నీ, ఇల్లును వదిలేసి సంఘ ఆర్ఎస్ఎస్ ప్రచారక్ గా జీవితం ప్రారంభించి, 12(1968 నుండి 1980 ) సంవత్సరాలగా సంఘ ప్రచారంగా 20 సంవత్సరాలు భారతీయ జనతా పార్టీలో పూర్ణ సమయం కార్యకర్తగా ఉంటూ, దీన ప్రజలకు, బీద ప్రజలకు నేనున్నానని చెబుతూ ప్రజాసేవలో నిరంతరం గడుపుతున్న బండారు దత్తాత్రేయ తన జీవిత ప్రయాణాన్ని, కష్టసుఖాలను అన్ని కూడా విడమర్చి చెబుతూ రాసిన అమూల్యమైన గ్రంథం "ప్రజల కథ నా ఆత్మకథ"మహా గ్రంథం ను ఆయన చేతుల మీదుగా నుండి అమూల్యమైన గ్రంథాన్ని శారద మల్లేష్ దంపతులు స్వీకరించారు. ఈ బుక్ లో చాలా విషయాలను పొందుపరచడం జరిగిందని, ఎంతోమంది జీవితాలకు సంబంధించి తన జీవితంలో ఎన్నో స్ఫూర్తి పొందిన,విషయాలను, పేరణ కలిగించే విషయాలు ఉన్నాయి. ఆ బుక్ ను మేం స్వీకరించడం జరిగిందని చెప్పారు. మాతోపాటు చాలామంది కూడా ఈ



విషయాన్ని తెలియడం కోసం ఇంకా కొన్ని బుక్కులు తీసుకొని మేము ఇతరులకు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. గవర్నర్ నుంచి నుండి పుస్తకం తీసుకోవడం మాకు ఎంతో ఆనందం కలిగిందని శారదామల్లేష్ పేర్కొన్నారు.

# మియాపూర్ నీలిమా హైట్స్‌లో ఘనంగా గణేశ్ చతుర్థి వేడుకలు

మియాపూర్ వార్త మిర్రర్ :గణేశ్ చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకొని, మియాపూర్ నీలిమా హైట్స్‌లో గణపతి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించబడ్డాయి. ఈ వేడుకల్లో మియాపూర్ డివిజన్ జనరల్ సెక్రటరీ మరియు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక%-%అధ్యక్షులు శ్రీ యలమంచి ఉదయ్ కిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు వినోద్ చౌదరి, రమేష్, శరత్, కృష్ణ తదితరులు కూడా శ్రీ ఉదయ్ కిరణ్‌తో కలిసి గణపతి పూజలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ తరపున ఘనంగా ఆహ్వానించిన నిర్వాహకులు, ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి, శాలువాతో సత్కరించారు. ఈ వేడుకలో గోకినపల్లి రమేష్, అనుముల రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, సీతారాం, సుబ్బనాయుడు, ఇనుముల స్మరుణ్ నాయుడు, సాంబశివ, రాహుల్ గౌడ్, కృష్ణమూర్తి, జానవి గారు, వెంకటరెడ్డి, డి. శ్రీనివాస్, అశ్విన్ కుమార్, భాను, శశికుమార్, ప్రదీప్ రావు, తులసి, సింహాచలం, చిన్న, అభిజీత్, బాలూ తదితరులు పాల్గొని వేడుకను విజయవంతం చేశారు.సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఉత్సాహంగా పాల్గొని గణపతి బప్పా మోరియా నినాదాలతో వాతావరణాన్ని గంభీరంగా మారుస్తూ వేడుకను అలంకరించారు.



## లాలాపేట్ మున్నూరు కాపు సంఘం గణనాదుడిని నిమజ్జనానికి తరలింపు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 31.....లాలాపేట్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాదుడిని ఆదివారం ప్రత్యేక పూజల అనంతరం నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం లాలాపేట్ అధ్యక్షుడు చిలుక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మీసాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు మాద ప్రమోద్, గర్షమోహన్, చింతల కృష్ణ స్వామి, సావలి వెంకటేష్, ఆకుల లక్ష్మినారాయణ, చెలిమెల రాజు, పొట్ల చెరువు ముత్యాలు, మీసాల శ్రీనివాస్,గడ్డం చందు, లక్కాకుల రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## లంబోదరుడి దర్శించుకున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

సికింద్రాబాద్, ఆగస్టు 31 (సాక్ష్యం).... మల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.పలు కాలనీలో ఏర్పాటు చేసిన వినాయకులను మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పలు మండపాల వద్ద ఏర్పాటు చేసినటువంటి అన్న ప్రసాదం (అన్నదాన) కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండపం నిర్వాహకులు, కాలనీ వాసులు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గజముఖ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం....

మాదాపూర్ వార్త మిర్రర్: మాదాపూర్ డివిజన్ పరిదిలో లో నీ అయ్యప్ప సొసైటీ లో నీ గజముఖ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమం అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా గజముఖ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతను అలవర్చుకోవాలి ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఈ అన్నదాన కార్యక్రమ దాతలు మరియు జై హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు భక్తులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## అలరించినా వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు...

మాదాపూర్ వార్త మిర్రర్ : మాదాపూర్ లో ని శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కర్ణాటక రాష్ట్రం నుండి విహేసినా భరతనాట్య కళాకారులూ విదుషి శ్రీమతి అనురాధ హెగ్డే , విదుషి కుమారి కీర్తన హెగ్డే లు తమ ప్రదర్శనలో పుష్పాంజలి, గణేశా స్తుతి, శివ స్తుతి, తోడయా మంగళం, భజన్ అంశాలను ప్రదర్శించి మెప్పించారు. తరువాత ఒడిసి నృత్య ప్రదర్శనలో శ్రీమతి సస్మితా మిశ్ర శిష్య బృందం శుక్లమ్ భరధరం, నాగేంద్ర హారయా, బసంత్ పల్లవి, శ్రీ హరి స్తోత్రం , స్థాయి, బట్టు, జయ్ కాల్ మహా కాల్ అంశాలను దివ్యశ్రీ, ఆర్వీ, ధన్వి, సౌమ్య, ఆద్య, జ్యోతిక, ఇవంశిక, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## భరత్ నగర్ లో విశేష పూజలు అందుకుంటున్న జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ గణనాథుడు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 31 .... భరత్ నగర్ లో జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడు విశేష పూజలు అందుకుంటున్నారు. స్థానికులు పెద్ద ఎత్తున గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు.



## వినాయక నవరాత్రి వేడుకల్లో పాల్గొన్న సామిడి గోపాల్ రెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... ఆగస్టు 31 .. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో గల 7హిల్స్ హిల్స్ కాలని అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించి టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార సభ్యులు పామిడి గోపాల్ రెడ్డి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని గణపతి ఉత్సవాలలో అన్నదానం దైవకార్యమని,సమాజానికి సేవ చేయడమే నిజమైన పండుగని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ సామిడి చరణ్ రెడ్డి జీ రవీందర్ రెడ్డి డి,యది రెడ్డి కాలని సభ్యులు జెగదీష్ ఆంజనేయులు గోపాల కృష్ణ హరి కృష్ణ ఏడుకొండలు ప్రవీణ్ శర్మ రమేష్ నాయక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# కల్వకుర్తిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం

## - మోదీకి వెంటనే క్షమాపణలు చెప్పాలి

కల్వకుర్తి ఆగస్టు 31 వార్త మిర్రర్ ప్రతినిధి:-భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ తల్లి హీరా బెన్ ని బీహార్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన ర్యాలీలో దుర్భాషణలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి కార్యక్రమాన్ని నిర్వహించినటువంటి రాహుల్ గాంధీ నరేంద్ర మోడీకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబిదేవ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్,జిల్లా ఉపాధ్యక్షులు బోడ నరసింహ, జిల్లా కార్యదర్శి గుర్రాల రాంభూపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, నరెడ్ల శేఖర్ రెడ్డి, పాలకూర్ల రవి గౌడ్,చందు ముదిరాజ్, పానుగంటి శివ కుమార్, తగుల వెంకటేష్ యాదవ్, కిరణ్ కుమార్ యాదవ్, వాకిటి శ్రీకాంత్, లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి

## - సెప్టెంబర్ 02 న ఎంపీడీఓ ఆఫీస్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలి



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 31

2025 జనాభా ప్రాతిపాదికన ఇప్పుడున్న సిబ్బంది యొక్క పేర్లు ఆన్ లైన్లో నమోదు చేయాలి జీవో నెంబర్ 51 నీ సవరించాలని సెప్టెంబర్ 02 న ఎంపీడీఓ కార్యాలయం నందునిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలీ. గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం 2018 సంవత్సరం లో తెచ్చిన చట్టం వలన ఉరితాడుగా మారిందని, జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు ఉంటాయని 2018 సంవత్సరంలోని పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 285 ( ఏ ) ను సవరణ చేయాలని రాష్ట్ర కేబినెట్ మంత్రి వర్గం ( ప్రభుత్వం) నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలో వివిధ కేటగిరీల వారీగా విధులు నిర్వహిస్తున్న వారిని కుదిస్తూ 2011 జనాభా ప్రాతిపాదికన 500 లకు ఒక గ్రామ పంచాయతీ చట్టం 2018 పంచాయతీ రాజ్ చట్టం తెచ్చింది. ఈ చట్టం ద్వారా 2019 అక్టోబర్ 14 న మల్టీ పర్పస్ వర్కర్ ఈ వర్కర్ అన్ని పనులు చేయాలి అంటూ జీవో నెంబర్ 51 జారీ చేసింది. కావున జీవో ప్రకారంగా ట్రాక్టర్ నడపడంలో వీధి దీపాలు అమర్చడములో అనుభవాలు లేని ఎన్నో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడి దిక్కులేని వారిగా రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో కుటుంబాలు ఉన్నవి ఈ మల్టీ పర్పస్ వర్కర్ అనే విధానం గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది కి ఉరితాడుగా (గుదిబండగా) ఉందని గత ప్రభుత్వాన్ని ఎన్నో సార్లు నిరసన, దీక్షలతో, ధర్నాలతో, చివరికి జూలై 2023 లో నిరవధిక సమ్మె చేశాం. ఆ సమ్మె సందర్భంగా అప్పటి పంచాయతీ రాజ్ శాఖ మాజీ మంత్రి వర్యులు దయాకర్ రావు మూడు రోజుల లో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి మూడు రోజుల లో అమలు చేస్తామని హామీలు ఇచ్చి, ఈ పేద దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన ఈ కార్మికులను మోసం చేసి ఎన్నికలలోకి వెళ్ళింది. కావున ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మేము మా ప్రభుత్వం అధికారం లోకి వస్తే తప్పకుండా మీ సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల మ్యాన్ పేస్టు లో డిమాండ్లను పొందపర్చింది కావున తక్షణమే గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది మెడకు ఉరితాడులా ఉన్న ఈ మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి, 2018 పంచాయతీ రాజ్ చట్టంలోని జీవో నెంబర్ 51 నీ సవరించాలి, 2011 జనాభా ప్రాతిపాదికన కాకుండా 2025 జనాభా ప్రాతిపాదికన ఇప్పుడున్న ఉన్న జనాభా ప్రాతిపాదికన ఆన్ లైన్లో పేర్లు లేని వారి పేర్లు నమోదు చేయాలని వీరికి కూడా వేతనాలు ఇవ్వాలని ఎన్నికల మ్యాన్ పేస్టు అమలు చేయాలని, గ్రీన్ ఛానల్ ద్వారా గౌరవ ముఖ్య మంత్రి వర్యులు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయాలని పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ 2025 సెప్టెంబర్ 02 న రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీడీఓ కార్యాలయాల నందు జరిగే ధర్నా జయప్రదం చెయ్యండి. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కోమటి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి పులి మల్లేశం ఒక ప్రకటన లో తెలిపారు.


# ఆర్టీసీ బస్సులో సగర కార్మికుడు

# రసాల వెంకన్న సగర గుండెపోటుతో మృతి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన సగర (ఉప్పరి) కార్మికుడు రాసాల వెంకన్న సగర వారి భార్య యాదమ్మ ఆదివారం కావడంతో నల్లగొండ హాస్టల్లో చదువుతున్న తన మనవరాలును చూడడానికి అమ్మాయికి తినుబండారాలను తీసుకొని ఆర్టీసీ బస్సులో బయలుదేరిన రసాల వెంకన్న సగర అతని భార్య యాదమ్మ మునుగోడు దాటగానే ఒక్కసారిగా చాతిలో నొప్పి, వల్లంత చెమటలతో వాంతులు చేసుకొని ఒక్కసారిగా ఆర్టిసి బస్సులోనే కుప్పకూలాడు, స్థానిక గ్రామంలో క్లినిక్ లో కి తీసుకెళ్లగా మృతి చెందాడని నిర్ధారణ తీసుకున్న తర్వాత నారాయణపూర్ లోని గ్రామానికి ప్రజల సేవకు వాడే ఉచిత అంబులెన్స్ ను మునుగోడు కు పంపించి శవాన్ని తీసుకొని నారాయణపూర్ చేరుకున్నారు. రాసాల వెంకన్న సగర మృతి బాధాకరమని సగర సంఘం నాయకులు తెలిపారు,



## చౌరస్తా యువజన సమైక్య గణనాథుని ఐదవ రోజు

## పూజలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 31( వార్త మిర్రర్)ఈరోజు చౌరస్తా యూవజన సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రులులో ఈరోజు ఐదవ రోజుపూజ కార్యక్రమం చిలివేరు అంజయ్య (బీరువాల అంజన్న) అరుణ దంపతులు మరియు వారి కుమారుడు చిలివేరు మల్లికార్జున ( ఎల్.ఎల్.బి) నిర్వహించారు ఈ పూజా కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి హాజరై గణనాథుని దర్శించుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బంధుగుల బాలకృష్ణ, చిలివేరు పాల అంజయ్య, గుత్తా శేఖర్ రెడ్డి, గునిగంటి రాజు, మారగొని శంకర్ గౌడ్, గాయకులు పాశం రాములు, వివిధ పార్టీల నాయకులు మాధగోని బాలరాజ్ గౌడ్, నిర్వాహకులు మోగుదాల ప్రదీప్ గౌడ్, ఉప్పల నాగరాజు, కొండా శ్రీకాంత్ గౌడ్, మోదాల ప్రణయ్ గౌడ్, చిలువేరు జున్ను( శివలింగం) పల్లె ఆనంద్ గౌడ్, చిలువేరు మల్లికార్జున్, కడారి మనోజ్ యాదవ్, మోగుదాల చందు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రగతి నగర్ ఫేస్ 1 మహంకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

## సామాజిక చైతన్యంతో ముందడుగు వేస్తేనే ప్రగతి సాధ్యం: కాలనీ ప్రెసిడెంట్ గోపగోని కృష్ణ గౌడ్





హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : ప్రగతి నగర్ ఫేస్ 1 వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ నవరాత్రుల ఉత్సవంలో భాగంగా మహంకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద భక్తిశ్రద్ధలతో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. కాలనీ ప్రెసిడెంట్ గోపగోని కృష్ణ గౌడ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడి కరుణ కటాక్షాలతో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో గడపాలని విద్యా, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో గణపతి నవరాత్రుల్లో సరికొత్త ఉత్సాహాన్ని అందించాలని. నేటి యువత సామాజిక చైతన్యంతో ముందడుగు వేస్తేనే ప్రగతి సాధ్యమవుతుంది అన్నారు ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు నరేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బొమ్మ గోని ముత్యాలు, కళ్యాణ్ శర్మ, సుచరిత్ యాదవ్, సందీప్ గౌడ్, ప్రదీప్ కుమార్, సుమన్ నాయక్, శివశంకర్ నాయక్, సెట్టిపోలు శ్రీనివాస్ నేత, దోనూరి లింగారెడ్డి, మల్లేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, కోడూరు శ్రీనివాస్, పవన్ కుమార్ కాలనీ యువత, ప్రజలు పాల్గొన్నారు

# శ్రీ రామాంజనేయ యూత్ గణేష్ మండపంలో మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ

## పలు వినాయక మండపాలకు మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ సేవలు





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ 10వ వార్డ్ లో మారుతీ నగర్ పెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవాలయం దెగ్గర శ్రీ రామాంజనేయ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రోత్సవ సందర్భంగా మసనం లక్ష్మయ్య ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మసనం శ్రీను సంగీత దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అలాగే 10వ వార్డ్ బిసి కాలనీ లో జై శ్రీ రామ్ యూత్ కి సుమారు 70,000 వేల రూపాయల ట్రాలీని ఇప్పించడం జరిగింది. 10వ వార్డ్ లో శివాజీ నగర్, హనుమాన్ యూత్ అసోసియేషన్ గణపతి దగ్గర సుమారు 35000 వేల రూపాయల డీజే బాక్సులు ఇప్పించడం జరిగింది.10వ వార్డ్ లో న్యూ గణేష్ యూత్ కి విగ్రహం ఇప్పించడం జరిగింది. 10 వ వార్డ్ బిసి కాలనీ లో శ్రీ గణేష్ యూత్ కి శోభాయాత్ర కు ట్రాలీ కి ధాత అయ్యారు అలాగే చౌటుప్పల్ మున్సిపాలిటీలో వివిధ యూత్ లకి అన్నదానానికి బియ్యం ఇవ్వడం జరిగింది.చౌటుప్పల్ పదవ వార్డుకు సంబంధించిన యూత్ సభ్యులు మసనం లక్ష్మయ్య వ్యవస్థాపక అధ్యక్షులు మసనం శ్రీను ని కొనియాడారు ఆ వరసిద్ధి వినాయకుని ఆశీస్సులు మసనం శ్రీను కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు చేయాలని పదో వార్డు యూత్ సభ్యులందరూ మీ వెన్నంటే ఉంటారని కొనియాడారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు అవగాహన కల్పించేందుకు వినాయక విగ్రహానికి హెల్మెట్ ధరించి ఊరేగించిన మల్కాజ్గిరి ట్రాఫిక్ పోలీసులు

## ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు: ట్రాఫిక్ సిఐ నరసింహ



వార్త మిర్రర్, మల్కాజిగిరి:ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వలన వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉంటారని మల్కాజ్గిరి పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ సిఐ నరసింహ పేర్కొన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాన్ని ఆదివారం ఊరేగింపుగా తీసుకువెళ్లి స్థానిక బండ చెరువులో నిమజ్జనం చేశారు. అంతకుముందు ప్రజలకు అవగాహన కల్పించేందుకు వినాయకుడి విగ్రహానికి బైక్ పై హెల్మెట్ ధరించి ఊరేగించారు. అనంతరం కారులో వినాయకుడి విగ్రహానికి సీట్ బెల్ట్ ధరించి చెరువు వద్దకు తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనదారులు హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుందన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వలన తాము ప్రమాదాలకు గురి కావడమే కాక ఎదుటివారిని ప్రమాదాల బారిన పడేలా చేస్తుందన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాయికల్‌లో పోపా నూతన కార్యవర్గం ఎన్నిక



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 31 : రాయికల్ పట్టణంలోని మార్కండేయ పంక్షన్ హాల్ లో ఆదివారం రాయికల్ పద్మశాలి అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(పోపా) సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పోపా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా దాసరి రామస్వామి, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీపతి రాఘవులు, ఉపాధ్యక్షులుగా సామల్ల గంగాధర్, ఉపాధ్యక్షురాలిగా మాచర్ల స్వప్న, ప్రధాన కార్యదర్శిగా సిరిపురం మహేష్, సంయుక్త కార్యదర్శిగా సింగని రాందాస్, కార్యనిర్వాహక కార్యదర్శిగా దావనపల్లి సురేందర్, ప్రచార కార్యదర్శిగా ఉషకోల రాము, కోశాధికారిగా దాసరి కృష్ణహరి, కార్యవర్గ సభ్యులుగా కడకుంట్ల జగదీశ్వర్, చిలుక సత్యం, కడకుంట్ల అభయ్ రాజ్, దాసరి ఉమాదేవి, ఆడేపు సుజాత, కస్తూరి రేవతి, సాంస్కృతిక కార్యదర్శిగా బాలె దేవేందర్, క్రీడల కార్యదర్శిగా తాటిపాముల శ్యామ్ సుందర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తాటిపాముల రమేష్, కట్కం భూమేశ్వర్, ఉదుత రమేష్, సింగని రమేష్, గాజింగి రాజేశం, ఎలిగేటి రాజకిశోర్, గుట్ట సత్యనారాయణ, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మనఊరు-మన గ్రంధాలయంను ప్రారంభించిన హైకోర్టు జడ్జి

## అజ్ఞానాన్ని వీడి విజ్ఞానం వైపు యువత అడుగులు వేయాలి

## మన గ్రంథాలయం ఏర్పాటుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోహదపడాలి

## హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద



చందంపేట ఆగష్టు 31 వార్త మిర్రర్ :భారతదేశం మేధావులు నాయకులు సామాన్య ప్రజలు ప్రతి ఒక్కరు అజ్ఞానం అనే చిమ్మ చీకటిని చీలుస్తూ.విజ్ఞానం వైపు అడుగులు పడేలా ప్రతి ఒక్కరు చూడాలని దానికి సహకరించే విధంగా అడుగులు పడాలని నేటి సమాజం అంధకారంలో కాకుండా విజ్ఞానం వైపు అడుగులు పడాలి. దేశ రాజధానిలో లేదా టౌన్ మండలాల గ్రామాలలో రోజురోజుకు మూఢనమ్మకాల వైపు ప్రజలు ఆకర్షితులై అజ్ఞానం వైపు అడుగులు పడే విధంగా వారి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని, మూఢనమ్మకాలు అజ్ఞానం వైపు నేటి సమాజం వెళ్లకుండా విజ్ఞానం వైపు అడుగులు పడాలి అంటే ప్రతి గ్రామంలో చదువుకు సంబంధించిన ముందస్తు ఆలోచనలు చేయాలని దానికి అత్యంత ముఖ్యమైన ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఒక విషయం ఉంది అంటే అది గ్రంధాలయమే అని ముక్తకంఠంగా ప్రతి ఒక్కరు చెప్పొచ్చని చదువుకుంటేనే మన బ్రతుకులు మారుతాయి అని ముఖ్యంగా అట్టడుగు సామాజిక వర్గాలకు సంబంధించిన బడుగు బలహీన వర్గాల ప్రజలు చదువుతోనే వారి భవిష్యత్తు భవిత మారుతుందని తెలుసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిసిన వాటిని దాటి వేస్తూ మూఢనమ్మకాల వైపు అడుగులు వేస్తున్న ప్రతి ఒక్కరుకి అర్థమయ్యే విధంగా నేటి చదువుకున్న మేధావులు మంచి నిర్ణయాలతో ప్రతి ఒక్కరిని చదువు బాట పట్టే విధంగా మన ప్రయత్నాలు మొదలు పెట్టాలని చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో మన ఊరు మన గ్రంధాలయం నాంది పలికింది. మన ఊరి మన గ్రంధాలయం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు అయిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సూరపల్లి నంద మాట్లాడుతూ. చదువుతూనే ఉన్నత శిఖరాలను వేరోదించొచ్చని చదువుతూనే మనుషులకు మంచి గౌరవం దక్కుతుందని చదువుతోనే అంటరానితనాన్ని రూపుమాపచ్చని చదువుతూనే మూఢనమ్మకాలను పారదోలుచని చదువుపై ప్రతి ఒక్కరు దృష్టి సారించి ఉన్నతమైన స్థానానికి ఎదుగువచ్చని వివరిస్తూ ముఖ్యంగా గ్రామాలలో చదువుపై అవగాహన కార్యక్రమాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసే దిశగా అడుగులు వేయాలని సూచిస్తూ.నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో మారుమూల ప్రాంతంలో మన ఊరు మనబడి కార్యక్రమం ప్రారంభోత్సవానికి రావడం నాకెంతో ఆనందంగా ఉందని వివరిస్తూ చదువుపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని చెప్పడం జరిగింది.నాగిల్ల జున్నిద్దయ్య అడ్వకేట్ పోలేపల్లి గ్రంధాలయం వ్యవస్థాపకులు మాట్లాడుతూ. చదువుకుంటేనే భవిష్యత్తులో ఏదైనా సాధించవచ్చు అని చదువుతూనే మన భవిష్యత్తు మారుతుందని అంటరానితనాన్ని రూపుమాపచ్చని చదువుకున్న ప్రతి ఒక్కరు సమాజంలో మంచి గుర్తింపు హెూదా కలిగిన పొందాతనంతో సమాజంలో మెలుగుతున్నారని దానికి ఏకై మార్గం చదివేనని చదువుతూనే మన బతుకులు మారుతాయి అని మన ఊరు మన గ్రంధాలయం ఏర్పాటు చేసే ఆలోచన వచ్చిందని దానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని వివరించారు. ఈ కార్యక్రమంలో పల్లె నాగేశ్వర్ రావు రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్,ఏ.జగన్ హైకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్,ఇ.వెంకట్ రెడ్డి హైకోర్టు జీపి,ఎన్ అర్జున్ కుమార్ హైకోర్టు జీపి,జి.కిరణ్ కుమార్ హైకోర్టు జీపి,కొమ్ము ప్రవీణ్ ఎక్స్ జీపీ,హైకోర్టు,పి.వేణుగోపాల్ ఏజీపీ,హైకోర్టు,పోలె విష్ణు ఏజీపీ హైకోర్టు, గ్రామ పెద్దలు తదిత గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.